సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన ప్రాంతాల యువతకు ఉచితంగా ఉపాధి శిక్షణ అందించే కార్యక్రమాలు అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా డ్రైవింగ్, మొబైల్ రిపేరింగ్, కంప్యూటర్, బ్యూటీషియన్, మగ్గం, టైలరింగ్ తదితర ఉపాధి శిక్షణ క్రమాలు ఏర్పాటు చేస్తుంటాము. గత నెలలో యాదాద్రి జిల్లాలో చౌటుప్పల్ గ్రామంలో సుమారు 40 మంది మహిళలతో టైలరింగ్, 23 మంది మహిళలతో అలంకార తరగతులు, ఇబ్రహీంపట్నంలో ని అభయ ఆనంద నిలయంలో 11 మంది తో డ్రైవింగ్ తరగతులు, మేడ్చల్ జిల్లాలో కలకల్ గ్రామములో 36 మంది మహిళలతో టైలరింగ్, సికింద్రాబాద్ లో రంగా ఉపాధి శిక్షణ కేంద్రంలో 10 మంది మహిళలతో టైలరింగ్ ప్రారంభం చేసుకున్నాము. సుమారు 10 లక్షల రూపాయల నిధులతో వీరికి ఉపాధి శిక్షణ అందిస్తున్నాము.

మరో ప్రక్క, కొత్తగా రంగారెడ్డి జిల్లాలో మరియు కరీంనగర్ జిల్లాలో గ్రామీణ మహిళలకు ఉపాధి శిక్షణ ఇచ్చే దిశగా అభయ బృందాలు పని చేస్తున్నాయి. అలాగే గ్రామీణ నిరుద్యోగ యువకులకు ఉచిత డ్రైవింగ్ మరియు మొబైల్ రిపేర్ తరగతుల కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఫిబ్రవరి నెలలో అభయ ఆనంద నిలయంలో రామోజీ ఫిల్మ్ సిటీ వారు డ్రైవర్ల ఉద్యోగ మేళా నిర్వహించారు. గత పది సంవత్సరాల నుండి డ్రైవింగ్ శిక్షణ తీసుకొని లైసెన్సులు తీసుకున్నవారు, కనీసం 3 సంవత్సరముల అనుభవం ఉన్న వాళ్ళు, కంటిచూపు సరిగ్గా ఉన్న డ్రైవర్లను, ఒడ్డు పొడవు బాగుండే వాళ్ళను చూసారు. వారు పెట్టిన పరీక్షలో మన అభయ అభ్యర్థులు 5 మంది ఎన్నిక అయ్యారు. అభయ ఆనంద నిలయంలో 18-02-2024 తేదీ నాడు అభయ సిబ్బంది మరియు శిక్షకులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసి అందరికీ సంస్థ మీద అవగాహన, విధులు, విధానాల గురించి వివరించడం జరిగింది.

అలాగే, 10-03-2024 ఆదివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అభయ ఆనంద నిలయంలో జరపాలి అని నిర్ణయించడం జరిగింది. దీనికి వివిధ ప్రాంతాలలో ఉపాధి శిక్షణ తీసుకునే వందలాది మంది యువతీ యువకులు హాజరు అవుతున్నారు. - **Ch. మంగ, కో ఆర్డినేటర్, అభయ ఆనంద నిలయం, ఇబ్రహీంపట్నం**



# abhaya FOUNDATION
## NGO Update - AP / KAR

### GSPV Trust Update

కోగటం గ్రామంలోని GSPV సార్వజనిక వైద్య కేంద్రం, గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సహాయాన్ని అందిస్తున్నది. జ్వరం, దగ్గు, జలుబు, డీహైడ్రేషన్, కాలిన గాయాలు, కరెంట్ షాక్, సాధారణ అనారోగ్యాలకు సరైన ప్రథమ చికిత్స అందిస్తున్నాము. మార్చి నెలలో సుమారు 450 మంది గ్రామస్తులకు వైద్య సహాయాన్ని అందించడం జరిగింది. వైద్య శిబిరంలో డా. రామసుబ్బారెడ్డి గారు పాల్గొన్నారు. ఉచిత వైద్యంతో పాటు ఉచిత మందులు కూడా ఇచ్చారు.

నిరుద్యోగ యువత కు అందించే ఉచిత ఉపాధి శిక్షణలో భాగంగా ఉచిత డ్రైవింగ్ తరగతులు జరుగుతున్నాయి. ప్రస్తుతం 40 వ బ్యాచ్ వారు శ్రద్ధగా నేర్చుకుంటున్నారు. కొన్ని వందల మందికి ఆరోగ్యాన్ని, జీవిత నైపుణ్యాలను ఇస్తున్నందుకు గ్రామ ప్రజలు తమ కృతజ్ఞతలను తెలుపుకుంటున్నారు. **- ఉమ దేవి, కో ఆర్డనేటర్, GSPV ట్రస్ట్, కొగటం, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్**







### Yuva abhaya Empowerment, Jenugoodu ashrama, Whitefield, Karnataka



ಅಭಯ ಯುವ ಮಹಿಳಾ ಸಬಲೀಕರಣ ಕೇಂದ್ರ ಜೇನುಗೂಡು ಆಶ್ರಮದಲ್ಲಿ 1 5 ಮಕ್ಕಳಿದ್ದಾರೆ. ಈ ತಿಂಗಳು 1 1 ನೇ ತಾರೀಕಿನಿಂದ ಪರೀಕ್ಷೆ ಪ್ರಾರಂಭವಾಗಿ 18 ನೇ ತಾರೀಕು ಮುಗಿದವು. 5,8 ಮತ್ತು 9 ನೇ ತರಗತಿ ಮಕ್ಕಳಿಗೆ ಇನ್ನು ಪರೀಕ್ಷೆ ಪ್ರಾರಂಭ ಆಗಿಲ್ಲ. ಎಲ್ಲಾ ಮಕ್ಕಳು ಚೆನ್ನಾಗಿ ಓದುತ್ತಿದ್ದಾರೆ. ಜೊತೆಗೆ ನಾದ ಸ್ವರ ಡೋಲು ಅಭ್ಯಾಸ ಮಾಡುತ್ತಿದ್ದಾರೆ. ಮುಂದಿನ ವರ್ಷಕ್ಕೆ ಹೊಸ ಮಕ್ಕಳ ದಾಖಲಾತಿ ಪ್ರಾರಂಭವಾಗಿದ್ದು. ಈವರೆಗೆ 5 ಜನ ಮಕ್ಕಳು ಪೋಷಕರೊಂದಿಗೆ ಬಂದು ಆಶ್ರಮ ನೋಡಿಕೊಂಡು ಹೋಗಿದ್ದಾರೆ. ಪ್ರತಿ ಭಾನುವಾರ ಬಾಲಗೋಕುಲ ನಡೆಯುತ್ತಿದೆ. ಮತ್ತು ಪ್ರತಿ ದಿನ ಟ್ಯೂಷನ್ ನಡೆಯುತ್ತಿದೆ. **- ಮಾಲ ಸಂಜಯ್**



# abhaya FOUNDATION
## NGO Update

## abhaya Women Empowerment Center, Chennai, Tamil Nadu

In a shower of blessings upon Tamil Nadu, collaborative efforts of abhaya Foundation and SEED (USA), have brought forth a transformative initiative in Chennai slums. The center is Inaugurated by Smt & Sri J. Prabhakar, Founder Secretary, NDSO on March 8, 2024 on the eve of International Women's Day, marking a significant milestone for 36 women whose life has no hope.

Later,  unfolded a structured curriculum starting with hemming on Day 1 and  progressing through various techniques to innovative practices, showcasing the blend of tradition and modernity.

Throughout the month, students displayed remarkable enthusiasm and dedication, fueled by the inspiring words of Balachandra Swamiji who delivered a message via video call, highlighting the significance of tailoring in women's lives on the inauguration ceremony.  Under his guidance, the class saw the removal of seven undisciplined individuals, ensuring a conducive learning environment for all.

Indeed, the impact of abhaya Foundation's initiative is evident in the tangible benefits experienced by countless women in the community. Gratitude abounds for the invaluable support and guidance  paving the way for a brighter future filled with skill, dignity, and opportunity. - **Esther, Emmimah Memorial Charitable Trust, Tamil Nadu.**










## అభయ సాధికారిత కేంద్రం(టైలరింగ్), గర్రె పల్లి, కరీంనగర్, తెలంగాణ





ఈ నెల కరీంనగర్ ఉమ్మడి జిల్లా పెద్ద పెల్లి లో సుల్తాన్ బాద్ మండలం లో గల గర్రె పల్లి గ్రామం లో కుట్టు శిక్షణ తరగతులు 3 6 మందితో ప్రారంభం చేసుకున్నాం. సంస్థ మీద చాలా నమ్మకం పెట్టు కొని కొంత మంది పేద ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్న వైఖరి నేను కొన్ని గ్రామాల్లో గమనించాను. దిన పత్రికల ద్వారా సంస్థను  తెలుసు కున్న వారు నాకు ఫోన్ చేసి తమ గ్రామాలలో తరగతులు నిర్వహించమని అడుగుతున్నారు. ఇందుకు అనుమతి ఇచ్చిన అభయ సంస్థ పెద్దలకు ధన్యవాదాలు. ఇందుకు సహాయం చేసిన SEED USA వారికి పేరు పేరున ధన్యవాదాలు తెలియ చేస్తున్నాము. శిక్షణ ప్రారంభం లోనే నేను ఉన్నా అని భరోస  ఇచ్చి మహిళల కు ఒక సైనికుడిగా సేవలు అందిస్తున్న బాలచంద్ర సర్ అంటే మాకు అభిమానం. మా మాట మన్నించి వేరే జిల్లాలో (పెద్ద పెల్లి లో) కూడా తరగతులు నిర్వహించు కోడానికి అనుమతి ఇచ్చినందుకు సంతోషంగా ఉంది. - **అరుణ ప్రభంజన్ & స్వప్న, కరీంనగర్, తెలంగాణ.**

## Sai Educational Society, Macharla, AP




Following is the update in regard to proposed free Mobile Technician course in Macherla. The trainer has been identified and is ready to commence the course. Campaigning has been conducted in 10 neighboring villages through various means including flexi's at prominent public places, distribution of pamphlets and press releases. Currently 10 registrations received.

Further, loudspeaker announcements to raise awareness have been initiated and another round of flyer distribution to reach potential candidates is taken up. Meetings will be held at village centers to engage with the community. Press releases and social media publicity to garner more attention is being arranged. The program is scheduled to commence from 15th April 2024. - **Anilkumar, Sri Sai Educational Society, Macharla**



# abhaya FOUNDATION
# Super 60 - 2024

నిస్వార్థ దశమ వార్షికోత్సవ శుభాకాంక్షలతో!
నిస్వార్థ హృదయము, సత్య వాక్కు...
సదా ప్రవహించే హద్దులెరుగని ఆత్మీయత...
నిష్కామ సేవ...నిష్కళంక మైన ప్రేమ...
ప్రశాంత జీవితం...పరుల కోసమే జీవనం...
పర్యావరణ సంరక్షణ...విలువలతో శిక్షణ...
పరుల సేద తీర్చే పరమాత్ముల ఆనవాళ్ళివే!
అట్టి వారే నిజముగా నిస్వార్థులు లోకమందు !! -
**అభయ ఫౌండేషన్, హైదరాబాద్**




120 మంది (60 అమ్మాయిలు & 60 అబ్బాయిలు) ని ఎన్నిక చేయడం జరిగింది. ఒక్కొక్కరు ఒక మొక్క నాటి, అభయ నియమ నిబంధనలు అన్ని కూడా పాటిస్తున్నారు.

10వ తరగతి తుది పరీక్షలు 18, మార్చి 2024 న ప్రారంభమై 28 మార్చి 2024 రోజు ముగుస్తున్నాయి. 120 మంది విద్యార్థులు వారి తల్లితండ్రుల తో 31, మార్చి 2024 ఆదివారం ఉదయం 10గంటలకు సూపర్ 60 ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్నారు. 1,ఏప్రిల్ 2024 నుండి 30 ఏప్రిల్ 2024 వరకు శిక్షణ జరుగ బోతున్నాయి. ఈ శిక్షణ లో అమ్మాయిల బాగోగులను చూసుకోవడానికి కుమారి ఉదయశ్రీ మరియు అబ్బాయిల బాగోగులను చుకోవడానికి చి.మోహన్ లను ఎన్నిక చేయడం జరిగింది. నిస్వార్థ బృందం 25 మార్చి 2024 న CCL Campus ను సందర్శించడం జరిగింది.అక్కడ ముందస్తు ఏర్పాట్లకు ప్రణాళిక రచించడం జరిగింది. పిల్లల తోటి అభయ ప్రాంగణంలోనే ఉగాది మరియు శ్రీరామ నవమి పండుగలను కన్నుల పండుగగా నిర్వహించాలని, అలాగే చివరి రెండు రోజులు తిమ్మమ్మ మర్రి మాను,యోగి వేమన సమాధి, లేపాక్షి, కదిరి నరసింహ స్వామీ, పుట్టపర్తి తదితర క్షేత్రాలకు సందర్శన కు తీసుకు వెళ్లాలని నిర్ణయించడం జరిగింది. పిల్లలకు ఆట పాటలు నేర్పించెందుకై ప్రత్యేక నిపుణుల సేవలను తీసుకోవడం జరుగుతోంది.

ప్రభుత్వ మరియు ప్రవేట్ పాఠశాల ల్లో పని చేసే విషయ నిపుణులను సంప్రదించి వారి వీలును బట్టి ఆయా పాఠ్యాంశాల భోధన కి తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఎంతో మంది ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వేసవి సెలవులను ఎంతో ఆదర్శంగా అభయ నిస్వార్థ సూపర్ 60 కోసమై వెచ్చించెందుకు ముందుకు రావడం నిజంగా ఒక అద్భుతం అని చెప్పాలి. ఎక్కడ ఇబ్బందులు ఎదురు కాకుండా గతము కన్నా మిన్నగా Super 60 సేవా కార్యక్రమాన్ని దిగ్విజయం చేసే దిశలో అందరం పని చేస్తున్నాము. - **వెంకట్, తాటికొండ, నిస్వార్థ ఫౌండేషన్, ఉరవకొండ.**



19, ఫిబ్రవరి 2024 న విడుదలైన ఫలితాలలో ప్రతిభ ఆధారంగా




అభయ నిస్వార్థ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10 తరగతి పరీక్షలు ముగించిన ప్రతిభ గల పిల్లలను ఎన్నిక చేసి వారిని ఉన్నతులుగా భావితరాలకు అందించాలన్న మహోన్నత లక్ష్యంతో వరుసగా నాల్గవ సారి సూపర్ 60 - 31 మార్చి 2024, ఆదివారం రోజున అభయ CCL సాధికారత ప్రాంగణం, రోటరిపురం గ్రామం, అనంతపురం జిల్లా. 30 రోజుల ఉచిత శిక్షణా తరగతులను ప్రారంభించటం జరిగినది.ఈ కార్యక్రమానికి 120 మంది విద్యార్థులు, 200 మంది తల్లిదండ్రులు, స్వచ్చందంగా ముందుకు వచ్చిన బోధకులు, కొంతమంది పెద్దలు హాజరుకావటం జరిగినది. కార్యక్రమంలో పెద్దల చేతుల మీదుగా విద్యార్థులందరికీ సూపర్ 60 కిట్స్ (పాఠ్య పుస్తకాలు, యోగ మ్యాట్, సోప్, టూత్ పేస్ట్, బాగ్, పరీక్ష అట్ట మొ||) ఇవ్వటం జరిగినది.

పిల్లలకి పవిత్ర వాతావరణంలో, విలువలు, విద్య, క్రమశిక్షణ, సేవా దృక్పథం అలవరచుంటారని వచ్చిన వాళ్ళు కళ్ళార చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేసారు. వారిపిల్లల భవిషత్తు కోసం అభయ ఫౌండేషన్ మీద ఎంతో నమ్మకంతో పిల్లలను వదిలి వెళ్లారు. వచ్చిన తల్లి దండ్రులు మాట్లాడుతూ ఎంతో సంతోషంతో పిల్లల భవిష్యత్తు కోసం అభయ ఫౌండేషన్ చేస్తున్న సేవకు స్ఫూర్తి పొంది తమకు చేతనైన విధంగా తోడ్పడి మంచి భారత జాతిని నెల కొల్పే లక్ష్యం కోసం పని చేస్తామని చెప్పారు. అందుకే నేను కూడా నా వంతుగా సహాయం చెయ్యాలని నిలబడ్డాను. అందరితో కలసి సేవ చేసే మరెన్నో అవకాశాలు కల్పించాలని కృతజ్ఞతతో వేడుకుంటూ... మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాను. - **భార్గవ, కోఆర్డినేటర్, అభయ CCL సాధికారత ప్రాంగణం, రోటరీ పురం, అనంతపురంjj**














## Let's make a difference!!




S Simple - Sincere - Super

U Unique - Useful - Uplift

P Pure - Preserving - Power

E Educate - Empower - Enlighten

R Respect - Right - Reguvenate

**Spend a day with 60 Girls & 60 Boys at abhaya CCL Empowerment Campus, Rotarypuram, Ananthapuram, AP.**
**31st March 2024 - 30th April 2024**

## Consider sponsoring Rs.5,000/- for one Day!!

## abhaya CCL Empowerment Campus

ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10 వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు విలువలతో కూడిన భోధన అందించడం ద్వారా భావితరాలకు మంచి పౌరులను అందించే దిశగా అభయ మరియు నిస్వార్థ సంస్థ వారు సూపర్ 60 తీర్చి దిద్దడం జరిగింది. భోధనలో అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో వివిధరకాల పరీక్షలకు ఉపయోగపడేలా విలువలతో కూడిన విద్యను, తరగతులను, భోజన మరియు నివాస వసతులతో 01/04/2024 నుంచ 30 రోజులపాటు ఉచితంగా శిక్షణను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయినాయి. శ్రీ సత్య సాయి మరియు అనంతపురం జిల్లాలలోని మారుమూల ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాల ల్లో 10వ తరగతి ముగించి 3 దశలలో ఏర్పాటు చేసిన ప్రవేశ ప్రక్రియ ద్వారా ఎన్నుకో బడిన 60 మంది అమ్మాయిలు మరియు 60 మంది అబ్బాయిలు చక్కగా చదువుకోవటానికి పాఠ్యపుస్తకాలు, సూపర్ 60 కిట్స్, Interactive Flat Panel ఏర్పాటు చేయడం జరిగింది. అంతే గాక విద్యార్థుల సౌకర్యం కోసమై RO ప్లాంట్, కుళాయిలు, వ్యాయామ పరికరాలు, కుర్చీలు, వసతులను ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 25 లక్షల రూపాయలు Super 60 కార్యక్రమానికి చేయూతనిచ్చి ప్రోత్సాహం అందిస్తున్న Laurus Labs, BGR MINING, BI MINING, Acuvate తదితర సంస్థలకు మరియు అభయ దాతలకు హృదయ పూర్వక ధ్వవాదములు. ఇంతటి మహత్కార్యము లో నన్ను కూడా నన్ను కూడా ఒక పని ముట్టులా ఉపయోగిస్తున్న అభయ సంస్థకు మనస్ఫూర్తిగా నా కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాను. - **భార్గవ, కో ఆర్డనేటర్, అభయ ccl సాధికారత ప్రాంగణము, రోటరీపురం, అనంతపురం.**

## సేవకు అవకాశం

ఎదో సాధించాలన్న తదేక దీక్షతో, శ్రీ సత్య సాయి & అనంతపురం జిల్లాలలోని మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 120 మంది విద్యార్థులకు 30 రోజుల ఉచిత భోధన తరగతులు వసతి భోజనముతో మొదలు అయ్యాయి. ఉదయం 4 గంటల నుండి రాత్రి 10 గంటల దాకా జాగృతి, యోగ, ధ్యానం, ఉత్తిష్టత, కర్ణయోగ, స్వల్పహారం, భోధన, పరీక్షలు, చర్చలు, నిజ జీవిత కథ, ప్రార్థన, మధ్యాహ్న భోజనం, విశ్రాంతి, తేనీరు, ఆటలు, పాటలు, చదువు, స్వీయ అభ్యాసం, రాత్రి భోజనం, దైనందిని మొదలగు అంశములతో రోజు గడుపుతున్నారు.

మీరు వాళ్ళతో మీ ప్రత్యేక దినాలను గడపవచ్చు, పండగలు చేసుకోవచ్చు, సేవ చేయచ్చు, మీ కథ చెప్పచ్చు, రోజు ఖర్చు 5000 రూపాయలు విరాళంగా అందించవచ్చు. అందరం చేరి మరో తరాన్ని మంచిగా తయారు చేసే ప్రయత్నంలో చేయూత ఇవ్వచ్చు. మరిన్ని వివరాలకు భార్గవ్ (97012 41487) ను సంప్రదించ వచ్చు. - **నిర్వాహక బృందం, అభయ నిస్వార్థ సూపర్ 60, రోటరీపురం, అనంతపురం**

# abhaya Home of Happiness
## Latest Update





అభయ ఆనంద నిలయంలో ఏ ఆధారం లేని 15 మంది వృద్ధులు అభయానే ఆధారంగా భావించి ఆశ్రయం పొందుతున్నారు. అందరి వయస్సు 70 సంవత్సరాలు పైబడి వుండటం వలన వారికి మధుమేహం, రక్తపోటు, కీళ్ళనెప్పుల తో బాధ పడుతుంటారు. ప్రతీ నెల డాక్టర్ శూలపాణి గారు ఆరోగ్య పరీక్షలు సలహాలు మరియు సూచనల మేరకు ఆహారాన్ని & మందులను అందించడం జరుగుతుంది. మంచం పట్టిన వారికి సహాయం, కావాల్సిన సదుపాయాలు, డైపర్ మార్చడం, యూరినల్ పైప్ మార్చడం, వేళకు మందులు ఇవ్వడం, వైద్య సదుపాయాలు కల్పించడం జరుగుతున్నాయి. ఈ నెల మనేమ్మ ఆరోగ్య పరంగా బాగా ఇబ్బంది పడటం చేత రాజ్య లక్ష్మి హాస్పిటల్ కు తీసుకెళ్లడం జరిగింది. వివిధ రకాల పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. లక్ష్మమ్మ, మమత, స్వప్న, సూర్యకాంతమ్మ, నర్సింగ్ రావు, భువనేశ్వరి, నర్సమ్మ మంగ, నరసింహ, శ్రీనివాస్ అందరూ బాగానే ఉన్నారు. వంట వండి నర్సమ్మ వంటలు, ఇతర పనులు బాగా చేసుకుంటుంది. హోమ్ లో అందరికి మంచి భోజనం సమయానికి అందిస్తుంది. ప్రతి రోజు ఎదో ఒక పని పడటం దాని మీద పని చేయడం జరిగిపోతుంది. ప్రాంగణం పెద్దది అవడం వలన ఎంత జాగ్రత్తగా చూసుకున్న, చిన్న చిన్న మరమ్మత్తులు ఖర్చులు వస్తూనే వున్నాయి. బోరు నీటి మోటార్ వైర్ లైన్ కాలిపోవడంతో కొత్తది వేయడం జరిగింది. గీజర్ పైప్స్ మరియు వాల్వ్స్ ప్లంబర్ వచ్చి వేశాడు. ఎంతో మంది దాతలు నిస్వార్ధంగా అభయ ఆనంద నిలయానికి సేవలు అందిస్తున్నారు.







మార్చి నెలలో 12 మంది తో డ్రైవింగ్ బ్యాచ్ ను విజయ వంతంగా ముగించడం జరిగింది. విద్యార్థులు ఉన్నప్పుడు వారినీ ఆశ్రమ నిర్వహణలో వినియోగించి సేవలు చేయించడం జరుగుతోంది. అభయ ఆనంద నిలయంలో మార్చి 1 0 వ తేదీ అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని జరుపుకున్నాము. తెలంగాణ లో వివిధ ప్రాంతాలలో అభయ కేంద్రాలలో ఉపాధి శిక్షణ పొందే సుమారు 150 మంది మహిళలు ఈ కార్యక్రమంలో భాగం వహించారు. ముంబై నుండి సృజన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్ నాయర్ విచ్చేసి వివిధ రకాల ఆదాయ మార్గాల గురించి వివరించారు. అభయ భవిత సభ్యులు శ్రీమతి లక్ష్మి గారి ఆధ్వర్యంలో మహిళా భద్రత గురించి మాట్లాడారు. అభయ వ్యవస్థాపకులు బాలచంద్ర సారు తమ అమూల్యమైన సమయాన్ని ఈ కార్యక్రమంలో వెచ్చించి దిశా నిర్దేశం చేసారు.







అభయ వ్యవస్థాపకులు బయట ప్రాంతాలలో విస్తృతంగా పర్యటన చేస్తున్నా... వారి సమయాన్ని ఆశ్రమములో జరిగే ప్రతి సేవా కార్యక్రమాలకు కూడా తమ సమయాన్ని వనరులను ఇస్తున్నారు. మూర్తి గారు కూడా తమ వంతు సేవలు అందిస్తున్నారు. మనేజర్ వెంకట్ రెడ్డి గారు అనారోగ్యాన్ని సహితం లెక్క చేయకుండా శక్తి కి మించి సేవలు అందిస్తున్నారు. ఎంతో మంది - **మంగ, కోఆర్డినేటర్, అభయ ఆనంద నిలయం**

# Compass

## 51. పరిపూర్ణ వ్యక్తిత్వము - Balachandra

**గత సంచిక తరువాయి...**



ఆరోగ్యంగా వుండటం

బాగా చదువుకోవడం

మంచి అలవాట్లతో వుండటం

తల్లి తండ్రులు చెప్పిన మాట వినడం

ఇంట్లో వాళ్లకు ఇబ్బందులు పెట్టకుండా వుండటం

చేతనయిన సాయం చేయడం...

ఇలా చెప్తుంటారు.

అప్పుడు, నేను నిజాయతీగా చెప్పండి పిల్లలూ మరి మీలో ఎంతమంది ఇవన్నీ చేస్తున్నారు చేతులు ఎత్తండి అంటే వందకి 10 మంది కూడా చేతులు ధైర్యంగా ఎత్తరు. మీరైనా అంతే గా...

మొదటి పేపర్ లో విజయం సాధించినట్లా చెప్పండి...పాత్ర బాగున్నట్లా? అక్కడ మిమ్మల్ని మీరు మోసం చేసుకున్నట్లు అని తెలుసుకోండి.

మొదటి పేపర్ లో వ్యక్తి గా పాస్ అయిన వాడు...ఇక ఒక కొడుకులా. . . తమ్ముడి లా. . . అన్న లా. . . భర్త లా...తండ్రిలా...తాత లా ఇలా ఏ పాత్రలో నైనా ఆదర్శము నిరూపిస్తాడు. అంతే కాదు, వాడు రేపు డాక్టర్ అయినా...ఆక్టర్ అయినా...ఇంజినీర్ అయినా...క్లర్క్ అయినా...కలెక్టర్ అయినా ఏమైనా కానివ్వండి వాడి వలన కుటుంబానికి... సమాజానికి...దేశానికి ఎంతైనా ఉపయోగం వుంటుంది.

**రెండవ పేపర్ - శ్రేష్టమైన కుటుంబము:**

కేవలం మీరొక్కటే బాగుంటే సరిపోతుందా? మీతో పాటు ఇంకా ఎవరు బాగుండాలంటారు? ఇదే ప్రశ్న చాలా మందిని అడిగాను...నూటికి 90% మంది పిల్లలు అమ్మ నాన్న మరియు ఇంట్లో వాళ్ళు అని చెప్పారు. కానీ నిజానికి నేను వెంటానే అడుగుతుంటాను. . . సమావేశాల్లో! పిల్లలూ మీ అమ్మ నాన్న లు ఎప్పుడు బాగుంటారు? అని. వెంటనే పిల్లలు మేము బాగున్నప్పుడు అని ముక్త కంఠంతో చెప్తారు. అప్పుడు నేను అసలు మీరు బాగుండటం అంటే ఏంటి చెప్తారా?

అసలు ఆదర్శ కుటుంబం అంటే ఒకే మాట మీద వుండాలి. తల్లిదండ్రులను గౌరవించాలి... ప్రేమించాలి. అందుకే చెప్తారు A House is made by bricks where as Home is built by Values అని. అటువంటి వతావరణం మీరు సాధించ గలిగినప్పుడు రెండవ పేపర్ లో విజయం సాధించినట్లు. అసలు వ్యక్తి గా అద్భుతమైన ప్రతిభ చూపించే వ్యక్తి ఇంట్లో ముభావంగా వుంటే ఎలా వుంటుంది? తల్లిదండ్రులకు సాయం చేయక పోతే ఎలాక్ వుంటుంది? భార్యా పిల్లల్ని సరిగ్గ చూసుకోలేక పోతే ఎలా ఉంటుంది. అప్పుడు

కుటుంబాన్ని ఇంగ్లీష్ లో ఏమంటారు? చెప్పండి...**FAMILY** దానర్థం ఏంటంటారు తెలుసా?

**F** ATHER
**A** ND
**M** OTHER
**I**
**L** OVE
**Y** OU

ఇంతటి ఆదర్శాన్ని మీరు నిరూపించారు అంటే మీరు రెండవ పేపర్లో పాస్ అయిన

**మూడవ పేపర్ - శ్రేష్టమైన చదువు /ఉద్యోగము:**

ఇప్పుడు, మీరందరూ ఒకటి మరియు రెండవ పేపర్ లో విజయం సాధించారు అనుకుందాము. అంటే మనకు 40/100 మార్కులు ఉన్నాయి. నువ్వు నీ కుటుంబము బాగుంది అనుకుంటే...ఇంక ఎవరు బాగుండాలి? ఇదే ప్రశ్న ఎన్నో దగ్గర్ల అడిగి నప్పుడు. . . నాకు చెప్పిన సమాధానాలు ఎన్నో వున్నాయి. . . కానీ అందులో చదువు - సంధ్య లేక ఉద్యోగము - సద్యోగము అన్నవి ఎప్పుడు వినలేదు. ఈ కారణం చేతనే మనము మన దేశము ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశాల పట్టిక లోనే వుంది.

పిల్లాలూ... మీరు బాగున్నారు...మీ కుటుంబం బాగుంటే చాలా. . . మీ జీవనాధారమైన చదువు లేక ఉద్యోగం అద్భుతంగా వుండొద్దా? అయ్యో కరెక్టే కదా అని నాలుక కారుచుకునే పిల్లలను నేను చూస్తూనే వుంటాను. ఈ రోజు మీరు పిల్లలు కాబట్టి నేను చదువులో అద్భుతాలు సాధించాలి అని చెప్తున్నాను. కానీ రేపు పెద్దయిన తరవాత జీవితములో భాగం అయ్యేది మనము చేసే వృత్తి వ్యాపారం ఉద్యోగమే కదా...అందుకే పరిపూర్ణ వ్యక్తి లా మనం మారాలంటే మన వ్యాపకాలు కూడా ఆదర్శముగా వుండాలి.

ఒక సారి, మేము యుక్త వయసులో వున్నప్పుడు, శ్రీ సత్య సాయి బాబా వారి సమక్షం లో మాట్లాడే సమయంలో, స్వామి వారు ఉన్నట్టుండి ఒక ప్రశ్న వేసారు.

బంగారు! మీరంతా ఎలా పని చేస్తున్నారు?

స్వామి, ప్రేమగా చేస్తున్నాను

నేను నిజాయతీ గా పని చేస్తున్నాను

నాకు వచ్చిన జీతానికి సరి పడా పని చేస్తున్నాను

ఇలా సమాధానాలు చెప్పాము.

అప్పుడు, స్వామి వారు...ఇలా చెప్పారు, నాయనా! 10 రూపాయలు జీతానికి సరి పడా 10 రూపాయల పని చేస్తే కూలి వాడు అంటారు. కనీసం అలా చేసినా బాగుంటుంది... కానీ చాలా మంది 10 రూపాయలు తీసుకుని 8 రూపాయల పనే చేస్తూన్నారు...అది 2 రూపాయలు దొంగతనం చెయ్యడమే! నిజమైన ఆదర్శం ఏమిటో తెలుసా...మీకు ఎవరైనా 10 రూపాయల పని అప్ప చెపితే మీరు చతుర్యముతో కనీసం 2 రూపాయలు విలువ (Value Addition) దానికి చేర్చి అందించినప్పుడు మీరే పని ఇచ్చిన వాడికి లాభం చేకూర్చినట్లు. అప్పుడిక మీదే పై చేయగా ఉంటుంది.

అప్పుడు...పనియే పూజాగా మారి పోయి యజమానికి మాత్రమే కాదు. . . దేశానికే అది భాగ్యం అవుతుంది. పిల్లాలూ ఇది కేవలం వృత్తి...వ్యాపార...వ్యవహారాలకు మాత్రమే కాదు...ఇప్పుడు మీరు విద్యార్థులు కాబట్టి చదువు కు ముడి పెట్టుకోవాలి. అప్పుడు మీకు చదువు తో పాటు సంస్కారం కూడా వంట పడుతుంది.

నేను, చాలా సంస్థలలో ఉద్యోగులను చూస్తుంటాను...చాలా అరుదుగా నాకు అంకిత భావనతో పని చేసే వాళ్ళను చూస్తాను. అలాంటి వాళ్ళను యాజమాన్యం కూడా ఎన్నటికీ వదులుకోదు. నేను సుమారు 30 సంవత్సరాల నుండి ఒక 10 సంస్థలలో పని చేసాను...ఎక్కడా చెడ్డ పేరు తెచ్చుకోలేదు. ఆ సంస్థలలో పని మానేసినా సరే, అక్కడి యజమానులతో ఇప్పటికి సత్సంభంధాలు కొనసాగుతూనే వున్నాయి.

ఇప్పుడు 1990 లో నేను పని చేసిన వాళ్ళు కొద్ది మంది కాలం చేసారు... కానీ వాళ్ళ కుటుంబములతో కూడా ఇప్పటికి స్నేహముతోనే వుంటున్నాను. నేను ఎక్కడ పని చేసినా బాబా గారు చెప్పిన ఈ సూత్రాన్ని పాటిస్తూనే వున్నాను. ఎవరైనా ఎక్కడైనా పనికి రాజీనామా పెడితే...వెంటనే వీడ్కోలు సభ పెట్టి సాగనంపితే, మీరు పని చెయ్యనట్లే. రాజీనామా పెట్టిన మరుక్షణం యజమాని స్వయంగా మిమ్మల్ని పిలిచి మాట్లాడి. . . మీరు వుండాలి మీ సేవలు సంస్థకు ఉపయోగము అని నిజాయతీగా చెప్తే మీరు మూడవ పేపర్ లో విజయం సాధించినట్లే.

## నాల్గవ పేపర్ - అద్భుత సమాజం

నేను బాగున్నా...నా కుటుంబం బాగుంది...నా ఉద్యోగం సూపర్ గా వుంది... ఇంకేం కావాలి అంటే నాకు చాలా చోట్ల సమాధానం దొరికింది. అదే, సామాజిక దృక్పథం. వర్తమాన కాలంలో పిల్లలు పెద్దలు అందరికి కూడా ఏదో కొంత సేవ చేయాలన్న దృక్పథం వుంది. కానీ అది ఫాషన్ గా కాకుండా పాషన్ గా చేస్తే జీవితం ధన్యం అవుతుంది. ఏ కాలం తీసుకున్నా...ఏ నాగరికత తీసుకున్నా... ఏ మతము తీసుకున్నా...ఏ రాజ్యం తీసుకున్నా...అన్ని దగ్గర్లా మనకు కామన్ గా కనిపించేది. . . వినిపించేది సామాజిక దృక్పథం. . . సేవ! అనాది కాలం నుండి ఉన్నంతలో పక్కోడికి సేవ చేయాలన్న ఆలోచన వుంది

పిల్లాలూ! మీరు కూడా సామాజిక దృక్పథము తో నిస్వార్థంగా సేవ చేస్తారా? అని అడిగినప్పుడు...నూటికి 90 మంది సమావేశాల్లో అయ్యా. . . మేము పిల్లలం, ఇప్పుడు మేమేమి సేవ చేయగలం అని అడుగుతారు. నేను నవ్వుతూ చెప్తుంటాను. . . సేవ చేయడానికి కావాల్సింది సంకల్పం కానీ డబ్బులు కావు. మీరు చేసే సాయం కేవలం డబ్బు తోనే కాదు. . . ఇంకా ఎన్నో విధాలుగా చేయొచ్చు. శ్రమ దానం చేయొచ్చు, NCC లో చెరొచ్చు, స్కౌట్స్ & గైడ్స్ లో వుండొచ్చు, స్వచ్ఛంద సంస్థలలో పని చేయొచ్చు, ముసలి వారికి సాయం చేయచ్చు, ఇంట్లో ఇచ్చే పేకెట్ మనిని పొదుపు చేసి అవసరం లో ఉన్న వారికి సాయం చేయవచ్చు. చివరకు రక్త దానం చేయచ్చు. చచ్చిన తరవాత బ్రతికే అవకాశం ఉన్న అవయవ దానం చేయొచ్చు. ఆలోచించండి ఇంకా ఇలా చాలా వుంటాయి డబ్బుతో ముడిపడని విషయాలు

మొక్కై వంగనిది మానై ఒంగునా అంటారు కదా, చిన్నప్పటి నుండి లేని సేవా గుణం పెద్దయిన తరవాత ఎప్పుడు వస్తుంది చెప్పండి.

ఇక పెద్దలు, తమ దగ్గరున్న వనరులలో కనీసం 10% అయినా సేవకోసము వినియోగించాలి. అట్టి దృక్పథం కేవలం వ్యక్తి కి, కుటుంబానికి, సమాజానికే కాక దేశమునకు కూడా సౌభాగ్యం చేకూరుస్తుంది. అప్పుడిక మీరు నాల్గవ పేపర్ లో కూడా విజయం సాధించినట్లే.

సమాజం అంటే, కేవలం మనుషులు మాత్రమే కాదు సుమా...సర్వ ప్రాణులు, పంచ భూతాలు, పర్యావరణం, ప్రకృతి ఇలా సృష్టిలో ప్రతి అంశమును మనము సమాజంగానే లెక్క వేయాలి.


## అయిదవ పేపర్???

పిల్లాలూ ఇక జీవితంలో ఏమి కావలంటారు? అన్ని అంశాలు సృజించాము కదా? అయిన 8 0 / 1 0 0 మార్కులే వస్తున్నాయి. ఏది మన లో చేరితే మనము పరిపూర్ణము అవుతాము? ఇప్పటి దాకా మనము చదివిన పేపర్లు అన్ని కేవలం పప్పు తో సమానం. మిగితా 20% తెలుసుకున్నప్పుడే అది ఉప్పుగా మారి, పప్పుతో కలిసి పసందైన వంటకముగా మారుతుంది. ఏమై వుంటుంది ఈ అయిదవ పేపర్? నూటికి 5% మంది కూడా ఎక్కడా చెప్ప లేక పోయారు. ఎన్నో లక్షల మంది ని ఈ ప్రశ్న వేసి వుంటాను..నగదు బహుమతి కూడా ప్రకటించి వుంటాను. కానీ చాలా అరుదుగా నా ప్రశ్నకు సమాధనం వచ్చేది.

మీరు చెప్పగలరా? ఆలోచించండి. అయిదో పేపర్ టైటిల్.

పరిపూర్ణమైన వ్యక్తి కావాలంటే తప్పక మనము చేర్చుకోవాల్సింది...కూర్చుకోవాల్సింది...నేర్చుకోవాల్సిం ది ఏమిటో తెలుసా ఆధ్యాత్మికత. నువ్వు ఏ మతస్తుడైనా కావొచ్చు...కానీ ఆధ్యాత్మిక భావనతో...విలువలను నీ జీవితంతో ముడి వేసుకుని...వసుధైక కుటుంబకమ్... సమస్త లోకా: సుఖినోభవంతు. . . అందరిని ప్రేమించు అందరిని సేవించు ఇలాంటి భావనలతో బ్రతుకు పండించుకుంటే ఇక మన జీవితం సార్థకం అయినట్లే.

ఏమతమైతే ఏమిటీ. . . మానవత్వముతో. . . దైవత్వమునకు దగ్గరగా ప్రయాణం చేస్తూ మంచి మనిషిగా జీవించు. అప్పుడిక చచ్చిన తరవాత కూడా నువ్వు బ్రతకడం తధ్యం.



గత సంచిక తరువాయి...

## అమృత్ సర్ - త్యాగ భూమి:

మేము జమ్మూ నుండి సుమారు 4 0 0 కిలోమీటర్ల దూరంలో ఉన్న పంజాబ్ రాష్ట్ర రాజధాని నగరమైన అమృత్ సర్ కు ప్రయాణం ప్రారంభించాము. దారిలో అల్పాహారం తీసుకున్నాము. యాత్ర ఢిల్లీలో ప్రారంభమైన నాటి నుండి 1 2 రోజులు అయింది. ఈ మధ్యకాలంలో బస్సులో యత్రీకులు ఒకరికొకరు సుపరిచితులుగా మారిపోయారు.

యధావిధిగా నిత్యము ప్రార్ధనలు భజనలతో మారోజు ప్రారంభమైనది. ప్రతి ఒక్కరూ కూడా తమ జీవితంలో దర్శించిన అద్భుత క్షేత్రాలను వివరించారు. అంతే కాదు, ప్రతి వ్యక్తి తమ జీవితంలో ఒకసారైనా తప్పక దర్శించవలసిన క్షేత్రాలను గురించి తోటి వారితో పంచుకున్నారు. మరి కొంతమంది తమతో పాటుగా తెచ్చిన ఫలహారాలను అందరితో పంచుకున్నారు మహిళా యాత్రికులు సామూహికంగా గోవింద నామస్మరణలు చేశారు. మార్గ మధ్యంలో 9 . 2 కిలోమీటర్ల ప్రసిద్ధ సొరంగాన్ని దాటుకుంటూ అక్కడ ప్రసిద్ధ మిఠాయి అంగడి దగ్గర ఆగి పటిసా స్వీట్ ని బంధువులకి, ఇరుగు పొరుగు వారికి పంచడానికి తీసుకున్నారు అందరూ.

శ్రీకాకుళానికి చెందిన శ్రీమతి & శ్రీ జగన్నాథ రావు గార్లు అమ్మమ్మ తాతయ్యలు అవుతున్నందుకు యాత్రికులందరికీ అక్కడ మిఠాయిలు కొ ని పంచారు. ఇక జయశ్రీ దేవరాజు గారు తమాషా ప్రశ్నావళి నిర్వహించి, అందరికీ చిన్న వెండి జ్ఞాపికలను అందజేశారు. ఇలా ప్రయాణం అంతా ప్రేమ, శ్రద్ధ, అవగాహన, సర్దుబాట్లు, దైవ భక్తి , దేశభక్తి తో నిండిపోయి ఆహ్లాదంగా సాగింది అని చెప్పాలి. ఈ యాత్రికుల్లో ఎవరో ఒకరు వాట్సఅప్ గ్రూప్ ని తయారు చేశారు. నేను అందరు మెయిల్ ఐడిలు తీసుకొని ప్రయాణంలో నేను నా ఫోన్ ద్వారా బంధించిన అందమైన చిత్రాలను, దృశ్యాలను ఎప్పటికప్పుడు అందరికీ పంపించడం చేసాను.

## జలియస్ వాలాబాగ్:

మనల్ని కళ్ళ నీళ్ల పర్యంతం చేసే భారత స్వతంత్ర పోరాట పుటల నుండి జాలువారిన ఒక రక్త చరిత్ర జలియన్ వాలాబాగ్. సుమారు ఉదయం 11:30 గంటలకి అమృత సర్ చేరుకున్నాము. మొట్ట మొదట సుమారు వంద సంవత్సరాల క్రితం దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన వందలాదిమందికి అంకితం చేయబడిన జలియన్ వాలాబాగ్ దర్శించాము. జలియన్ వాలాబాగ్ 6 ఎకరాల విస్తీర్ణంలో అన్ని వైపులా గోడలు, ఐదు ప్రవేశ ల ద్వారాలతో కూడిన ఒక మైదానం. ఇక్కడే బైసాకి కోసం గుమిగూడిన వేలాదిమందిని జనరల్ డయర్ విచక్షణారహితంగా కాల్పులు జరిపమని బ్రిటిష్ దళాలను ఆదేశించాడు. ఆ విచక్షణారహిత కాల్పుల్లో అమాయకులైన వందలాది మంది తమ ప్రాణాలను కోల్పోయారు... వేలాది మంది క్షత గాత్రులయ్యారు. రక్తం ఏరులై పారింది అక్కడ. అణువణువు కూడా భారత మాత దాస్య శృంఖలాలను పగలగొట్టి స్వేచ్ఛా వాయువును అందించాలి తపించిన దేశ భక్తుల రక్త తర్పణము తో పునితమైనది అని పించింది.



స్వాతంత్ర్యం కోసమై అసువులు బాసిన యోధుల కోసమై, జలియన వాలా బాగ్ లో స్మారక కేంద్రాన్ని నిర్మించడానికి 1920లో ఒక ట్రస్ట్ ను స్థాపించారు. అది ఏప్రిల్ 13, 1961 న అప్పటి భారత రాష్ట్రపతి అయిన రాజేంద్రప్రసాద్ గారిచే ప్రారంభించబడింది.

ఈ రోజు కూడా, ఆ స్మారక చిహ్నం పక్కనున్న భవనాల మీద బుల్లెట్ల దెబ్బకు ఛిద్రం కాబడిన గోడలు కనిపిస్తాయి. ఆరోజు ప్రజలు భారత మాత స్వేచ్ఛ కోసమై అనుభవించిన బాధని కష్టాన్ని వర్ణిస్తాయి. బ్రిటిష్ సైనికులు ప్రయోగించిన బుల్లెట్ల వలన ప్రాణాలు పోవద్దని. . . ఆత్మార్పణం చేసుకునేందుకు అక్కడి మైదానం లో ఎంతో మంది యోధులు దూకిన బావి కూడా అక్కడ ఈ ప్రదేశం లో చూడచ్చు. అలా దూకిన యోధులను కూడా బ్రిటిష్ వాళ్ళు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి ప్రాణాలు తీశారు.

నాకసలు ఇది చెప్పడానికి మాటలే లేవు. నేను ఈ ప్రదేశాన్ని దర్శించిన ప్రతిసారి అమర లోకంలోకి ప్రవేశించిన అనుభూతి వస్తుంది. శతాబ్దము క్రితం జరిగిన మన పెద్దల త్యాగాలను స్మరించుకుంటూ... అశ్రు నయనాలతో... అమర స్థూపం... అమర జ్యోతి పక్కన అలా నిలబడి పోయాను.

ప్రియమైన మిత్రులారా స్వాతంత్ర పోరాటంలో మన భారతీయులు చేసిన త్యాగం ఎన్నటికీ వృధా పోదు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్, ఉద్ధం సింగ్ మనకు తెలిసినా... ఇంకా తెలియని ఎంతోమంది స్వాతంత్ర యోధులు దేశం కోసం ప్రేమతో ప్రాణాలు అర్పించి చేసిన ఆ త్యాగం వృధా పోదు. వారి జీవితాలు సందేశాలు గా మారి మనందరం కూడా దేశం కోసం ప్రేమతో త్యాగంతో జీవించాలని మనల్ని నిర్దేశిస్తాయి. వారి స్ఫూర్తిదాయకమైన జీవితాలను పంజాబ్లో ఒక జ్ఞాపకంగా భద్రపరిచారు. ఈ ప్రదేశము ధైర్యాలకి త్యాగాలకి చిహ్నంగా నిలిచి తరతరాలకు స్ఫూర్తిని అందిస్తూనే వుంటుంది. వాళ్ళలాగా దేశం కోసం ప్రాణాలు అర్పించవలసిన పని లేదు కానీ మనం అందరం కూడా దేశం కోసం బ్రతికే పనులు చేద్దాం.

## నా దేశ ప్రజల కోసం రక్తదానం

స్మారక చిహ్నం నుండి తిరిగి వస్తూ ఉండగా, వెలుపలికి వచ్చె మార్గములో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవకులను చూసాను. వంద సంవత్సరాల క్రితం జలియన్ వాలా భాగ్ లో ప్రాణత్యాగం చేసిన వారి గౌరవార్థం నా రక్తాన్ని అవసరమైన వారి కోసం ఇవ్వాలని అనుకున్నా. అలాగే చేసాను కూడా...రక్తం ఇవ్వడం నాకు ఎంతో సంతోషం అనిపించింది. ప్రతి ఒక్కరు కూడా దైవభక్తిని, దేశభక్తిని కలిగి ఉంటే భారతదేశము కోల్పోయిన పూర్వ వైభవాన్ని... మనం అందరూ తిరిగి తేగలమని ప్రగాఢంగా నమ్ముతున్నాను.



యాదృచ్ఛికంగా ఈరోజు భారత భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి నాలుగో వర్ధంతి. నా 50 ఏళ్ల జీవితంలో... స్ఫూర్తి ప్రదాతలు ముగ్గురు. అందులో మొదటిగా నా ఇష్ట దైవము భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారు, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి గారు, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వీరంతా నాకు ఈ దేశం కోసం ఎలా బ్రతకాలో... వారి జీవితాల ద్వారా నాకు నేర్పించారు, నా జీవితంలో విలువల్ని నింపారు.

ప్రియమైన స్నేహితులారా! అబ్దుల్ కలాం గారి జీవితం నుంచి ఒక్క విలువని తీసుకున్న మన జీవితం కూడా ఈ దేశానికి విలువగా మారుతుందని నేను నమ్ముతాను

1931 తమిళనాడు రామేశ్వరంలో అక్టోబర్ 15 జన్మించారు. చిన్నతనంలో తండ్రికి సహాయం చేయడానికి పాఠశాల తర్వాత వార్తాపత్రికలు పంపిణీ చేశారు.

1954 మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి భౌతికశాస్త్రంలో పట్టభద్రులు అయ్యారు.

1957: MIT నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ డిగ్రీ పొందారు.

1958: ఏరోనాటికల్ డెవలప్మెంట్ లో శాస్త్రవేత్తగా డిఆర్డిఓ లో చేరారు.

1969: ISRO కి బదిలీ చేయబడ్డారు. SLV ఎస్ 111 ప్రాజెక్ట్ డైరెక్టర్ గా చేశారు.

1980: రోహిణి ఉపగ్రహాన్ని మోసుకెళ్లే భారతదేశము యొక్క ఒకటవ ప్రయోగాత్మక విమానాన్ని విజయవంతంగా ప్రారంభించి, భారతదేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే ప్రత్యేకమైన రాకెట్ చేసారు.

1982: DRDO లో డైరెక్టర్ గా నియమితులు అయ్యారు.

1983: అగ్ని, పృథ్వి క్షిపణుల అభివృద్ధికి ముందున్నారు. మిస్సైల్ మాన్ అనే పేరుని సంపాదించారు.

1998: DRDO చీఫ్ గా పోక్రాన్ 2 అణు పరీక్షలు విజయవంతం చేసారు. తక్కువ ధర లో దొరికే కలాం రాజు కరోనరీ స్టంట్ ను అభివృద్ధి చేశారు.

2002: భారత 11వ రాష్ట్రపతిగా KR నారాయణ విజయం సాధించారు.

2007: అబ్దుల్ కలాం పీపుల్స్ ప్రెసిడెంట్ గా పదవీ కాలాన్ని ముగించారు. విద్య, రచన మరియు ప్రజాసేవ జీవితానికి తిరిగి వచ్చారు.

2015: ఆయన ఉత్తమంగా నిజంగా ఇష్టపడే పని చేస్తూ మరణించారు. మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడానికి యువకుల్ని సదా ప్రేరేపించారు. **(ఇంకా వుంది)**

# abhaya FOUNDATION
## Healthcare Update

అభయ సంస్థకు నమస్కారం! మా పెద్దమ్మాయికి వెన్నుపూస సమస్య వలన నెల రోజులుగా పంచకర్మ చికిత్స చేయించినా మందులు వాడినా పూర్తిగా నయం కాలేదు.చాలా ఇబ్బంది పడుతున్నది. డాక్టరుగారు ఇంకొక వారం ట్రీట్మెంట్ చేసి ప్రయత్నం చేస్తామన్నారు, లేదంటే ఆపరేషన్ చేయాలి అంటున్నారు. నా ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగాలేదు స్వామీజీ. పోయిన నెలలో తమరి ద్వారా కొంత సహాయం (రూ.15,000/-) అందింది. ఆ ఆపరేషన్ చేయటానికి సహాయం అందించి మమ్ము ఆదుకోండి. - **శ్రీరామ భట్టార్, హరికథకులు, హైదరాబాద్.**






20-03-2024 న ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకుంటున్న 3 మండలాల్లోని గ్రామాల వారికి, పేద కుటుంబాలకు సంబంధించినటువంటి 20 TB పేషెట్స్ కు, అభయ ఫౌండేషన్ ద్వారా న్యూట్రిషన్ కిట్స్ ఇవ్వడం జరగింది. ఈ కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ దివ్య మేడం గారు, సూపర్ వైసర్స్ జ్యోతి, సుజాత, బాలరాజ్, అభయ ఫౌండేషన్ సిబ్బంది మూర్తి గారు,మంగ పాల్గొన్నారు. వాళ్ళకు ఆహార బలమే కాక, ఆరగ్యం తేరుకునే మంచి మనో ధైర్యాన్ని కూడా ఇవ్వడం జరిగింది. - **మంగ, కో ఆర్డనేటర్, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి.**




टीबी मुक्त भारत

# abhaya FOUNDATION

## SoulDears




Transferred Rs.55,000/- to abhaya Corpus while we are moving to new home at Bengaluru - Siva













Thank you abhaya SoulDears Smt B Indira Gupta & Sri B Shyama Sunder Gupta for the generous Donation of Rs.60,000/- on the eve of 60th Birthday




65

71. ఆ.వె॥ అమ్మ నెవడు బ్రోచు నతిశయమ్మీ మాట।
ఆవుకూడ యట్టి యంశమేర॥
సాదు మనిషి నావు, సాధుజంతువుగాదు।
వినుర బాలచంద్ర వినయసాంద్ర॥

భావం : కన్న తల్లిని సంరక్షిస్తున్నాను. అనడము ఎంత ప్రగల్భమో! గోమాతను పోషిస్తున్నాము అనడం కూడా అంతే! ఆవును మనిషి ఎప్పుడూ సాదలేదు! గోమాతలే మానవాళిని సంరక్షిస్తున్నవి.

# Important for abhaya Donors

**As per the new amendments in FCRA act, abhaya has opened a new current account at SBI, New Delhi branch for Foreign Contributions.**

All **Indian Donations** must be through **Axis Bank** / **State Bank of India**

**Please do not deposit / transfer Indian Donations in / to State Bank, FCRA Account**

Quote Name, Nationality, Phone, Address, E-Mail & PAN while sending contributions

abhaya ® FOUNDATION
Central Office:
abhaya, 502
Vipanchi Residency
Masab Tank
Kahirathabad
Hyderabad -028

| | State Bank of India | AXIS BANK | AXIS BANK | AXIS BANK | Foreign Donors — State Bank of India |
|---|---|---|---|---|---|
| Beneficiary : | abhaya FOUNDATION | abhaya FOUNDATION (General) | abhaya FOUNDATION (Corpus) | abhaya Home of Happiness | abhaya FOUNDATION FCRA Account |
| Account No : | 33292038898 | 910010042902046 | 920010070298534 | 912010024839320 | 40101299440 |
| MICR Code : | 500002074 | 500211002 | 500211002 | 500211002 | Swift Code: SBININBB104 |
| IFS Code : | SBIN0004155 | UTIB0000008 | UTIB0000008 | UTIB0000008 | SBIN0000691 |
| Bank : | State Bank of India | AXIS Bank Ltd | AXIS Bank Ltd | AXIS Bank Ltd | State Bank of India |
| Address : | Plot No. 1272 Road No. 63A SPL PBB, Jubilee Hills Hyderabad | 6-3-879/9/B, 1Floor G. Pulla Reddy Bldg Green Lands Begumpet Road Hyderabad - 500016 | 6-3-879/9/B, I Floor G. Pulla Reddy Bldg Green Lands Begumpet Road Hyderabad - 500016 | 6-3-879/9/B, I Floor G. Pulla Reddy Bldg Green Lands Begumpet Road Hyderabad - 500016 | FCRA Cell, SBI New Delhi Main Brach, II Sansad Marg New Delhi - 110001 |

**All the donations will be exempted under 80G** I abhayafoundation@yahoo.com I www.abhayahome.org I www. abhayafoundation.org